క్లుప్తంగా

వరద బాధితులకు విరాళాల సేకరణ


విరాళాలు సేకరిస్తున్న కళాకారులు

గోదావరిఖని/గోదావరిఖనిటౌన్‌: తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో ఖమ్మం వరద బాధితుల సహాయార్థం మంగళవారం విరాళాలు సేకరించారు. స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్, మేదర్‌ బస్తీ, అశోక్‌నగర్‌ ఏరియాలో విరాళాలు సేకరించారు. సేకరించిన మొత్తాన్ని సీఎం సహాయ నిధికి అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. నాయకులు గాజుల రమేశ్, కాసర్ల రమేశ్, దుబాసి శ్రీనివాస్, కోట మహేశ్, దొబ్బేట పుష్పలత, శ్రావణి, చిలుక రమాదేవి, రాణి, సాహెన, చిలుక సమ్మయ్య, వంశీ, రవివర్మ, బాలశంకర్, పులిపాక బానయ్య, అంబాల సతీశ్, ఎండీ రజాక్, రాచర్ల రాజు, బియ్యాల తిరుపతి, వందల సంపత్, సింగరేణి సదానందం, బండి రమాదేవి, ఆరెపల్లి నాగరాజు, కన్నూరి రాజయ్య పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం


సన్మానిస్తున్న తహసీల్దార్‌ వకీల్‌

కాల్వశ్రీరాంపూర్‌: శ్రీలంకలో ఈనెల 20 నుంచి నిర్వహించనున్న అంతర్జాతీయ క్రికెట్‌ పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని ఇదులాపూర్‌ గ్రామానికి చెందిన బాల్త సాహిత్‌కుమార్‌ ఎంపికయ్యాడు. కాగా అతడిని మంగళవారం తహసీల్దార్‌ వకీల్, డిటి శంకర్‌ సన్మానించారు. సాహిత్‌కుమార్‌ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనడంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఆర్‌ఐలు అజీమ్, రాజేందర్‌ పాల్గొన్నారు.

నిబంధనలు సవరించాలి

సుల్తానాబాద్‌: రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు సరళిస్తేనే వరిధాన్యం దిగుమతి చేసుకుంటామని రైస్‌మిల్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు మొరపల్లి తిరుపతిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్‌ శ్యాంప్రసాద్‌లాల్‌ను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. రైస్‌మిల్లు వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనలు గుదిబండగా మారాయని, వాటిని సవరించాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు అధికారులపై ఉందన్నారు. సీఎంఆర్‌ ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని, వాటిని పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వస్తేనే సీఎంఆర్‌ ధాన్యం దిగుమతి చేసుకోగలమని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్త్యాల రాజన్న, కోశాధికారి పల్లా శ్రీనివాస్, సుల్తానాబాద్‌ రైస్‌మిల్లుల అసోసియేషన్‌ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎర్రబెల్లి పురుషోత్తంరావు, కార్యదర్శి జయపాల్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

సినిమా దర్శకుడు సంపత్‌ నందికి సన్మానం


సన్మానిస్తున్న నాయకులు

సుల్తానాబాద్‌: ఓదెల–2 సినిమా షూటింగ్‌ కోసం ఓదెలకు వచ్చిన సినిమా డైరెక్టర్లు సంపత్‌ నంది, శ్రీకాంత్‌ను పలువురు నాయకులు సన్మానించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌ మండలాల పరిసర ప్రాంతాలలో మంగళవారం షూటింగ్‌ తీసుకున్న సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తి, జేఏస్టీయూ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, మున్నూరుకాపు యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్‌ ఆకుల స్వామి వివేక్‌ పటేల్, ఓదెల మాజీ సర్పంచ్‌ ఆకుల మహేందర్, యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు కొండి సతీశ్, కోమటిపల్లి రాజేందర్‌ నేత ఉన్నారు.

వృత్తివిద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

ధర్మారం: వృత్తి విద్యాకోర్సుల శిక్షణతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌ ఈరవేణి రాజ్‌కుమార్‌ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని మోడల్‌ స్కూల్‌లో ఇంటర్‌ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులు తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షా ఆదేశాల వృత్తి విద్యలో భాగంగా దసరా సెలవుల్లో శిక్షణ ఇస్తున్నారు. 10రోజుల సెలవుల్లో రోజూ 8 గంటల చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. అలాగే అప్పారెల్‌ విద్యార్థులు స్థానిక సుమ బోటిక్‌ సెంటర్‌లో ఫ్రాక్, చీరలు మెటీరియల్‌ కుట్లు, అల్లికలు, మగ్గంలో శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విద్యార్థులకు వోకేషనల్‌ ఎడ్యుకేషన్‌ వారు సర్టిఫికెట్స్‌ అందిస్తారని పేర్కొన్నారు.



చెప్పలేనంత సంతోషం



రామగిరి: చిన్నప్పటి నుంచి నానమ్మ, అమ్మమ్మ, అమ్మ బతుకమ్మ పాటలు పాడటం గమనించాను. ప్రతీ బతుకమ్మ పండుగకు పాటలు పాడటం చెప్పలేనంత సంతోషాన్నిస్తుంది. పండుగకు కొత్త పాటలు నేర్చుకుని తొమ్మిది రోజులు పాడేదాన్ని. బతుకమ్మ అంటేనే చప్పట్లు కొడుతూ పాడుతూ ఆడేది. బతుకమ్మ అప్పట్లాగే ఆడితేనే బాగుంటుంది. – సందెల హర్షిత, బేగంపేట

తంగేడు పువ్వులతో పేర్చేవాళ్లం



రామగుండం: సద్దుల బతుకమ్మకు రామగుండంలోని తల్లిగారింటికి వస్తాం. గతంలో తొమ్మిది రోజులు మా ఇంటి ముందు తంగేడు పువ్వులతో బతుకమ్మ పేర్చి పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ ఆడేవాళ్లం. ఇప్పుడు డీజే పాటలకు గంతులేసే పరిస్థితి. – జానపట్ల రమాదేవి, హైదరాబాద్‌

బతుకమ్మ ఆడటమంటే ఇష్టం



జ్యోతినగర్‌: బతుకమ్మ ఆడడం అంటే ఎంతో ఇష్టం. నేను హైదరాబాద్‌లో జాబ్‌ చేస్తున్నాను. బతుకమ్మ పండుగకు నాలుగు రోజులు సెలవు పెట్టి వచ్చాను. అందరితో కలిసి బతుకమ్మ పేర్చి ఆడుకోవడంతో పాటు చిన్ననాటి స్నేహితులు, ఇంటి వద్ద ఉన్న పెద్దవారితో కలిసి ఆడుకుంటాను. – అక్షిత, నర్రాశాలపల్లె


సుల్తానాబాద్‌: జవహర్‌నగర్‌లో కుంకుమ పూజలు


రామగిరి: సెంటినరీకాలనీ జోన్‌–1లో..


రామగుండం: పూజల్లో కందుల సంధ్యారాణి


ఎలిగేడులో..

దుర్గామాత సన్నిధిలో కుంకుమ పూజలు

జిల్లావ్యాప్తంగా దుర్గామాత మండపాల్లో మంగళవారం కుంకుమపూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు. అమ్మవారు ఆరోరోజు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్‌


పెద్దపల్లిరూరల్‌: తుర్కలమద్దికుంటలో..


కమాన్‌పూర్‌ ఎంపీడీవో కార్యాలయంలో..


పెద్దపల్లిరూరల్‌: బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు


రామగిరి: బతుకమ్మ ఆడుతున్న అధికారులు


సుల్తానాబాద్‌: బతుకమ్మతో మహిళలు, అధికారులు

బతుకమ్మ సంబరాలు

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో లలిత ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మున్సిపల్‌ కార్యాలయంలో ఉద్యోగులు బతుకమ్మ ఆడారు.

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ ఆడారు.

రామగిరి: బేగంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

సద్దుల బతుకమ్మకు చకచకా ఏర్పాట్లు


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి అలివేణి

పెద్దపల్లిరూరల్‌: గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిమజ్జనం కోసం చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్దపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాల్లో బతుకమ్మ అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. నిట్టూరులోని చెరువు కట్ట వద్ద నిమజ్జనం చేసేందుకు ముళ్లపొదలు తొలగించినట్లు ప్రత్యేకాధికారి అలివేణి పేర్కొన్నారు.

ఆదివరాహస్వామి హుండీ ఆదాయం రూ.7.29లక్షలు


హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలోని శ్రీఆదివరాహస్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం చేపట్టారు. కాగా హుండీల ఆదాయం రూ.7.29లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి తెలిపారు. మూడునెలల నుంచి స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు హుండీలో కానుకలుగా వేసిన ఆదాయమని పేర్కొన్నారు. తహసీల్దార్‌ వసంత, ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద్, పరిశీలకులు శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు స్థలం చదును

ముత్తారం: మండలంలోని ఓడేడ్‌లో బతుకమ్మ గ్రౌండ్‌ను మంగళవారం ఎంపీడీవో సురేశ్‌ పరిశీలించారు. బతుకమ్మ సంబరాలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని కార్యదర్శికి సూచించారు. బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశంలో కాంగ్రెస్‌ నాయకుల ఆధ్వర్యంలో చదును చేయించారు.

నియోజకవర్గం అభివృద్ధి పట్టని ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్‌: సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా గుర్తింపు ఉన్న స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి ఆరోపించారు. పెద్దపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో రాష్ట్రవ్యాప్తంగా 19 నియోజకవర్గాల్లో ప్రభుత్వం యంగ్‌ ఇండియా ఇంటిగ్రేటెడ్‌ రెసిడెన్షియల్‌ పాఠశాలల నిర్మాణ పనులను 11న ప్రారంభించనుందని పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లిలో ఈ పాఠశాలను ఎందుకు మంజూరు చేయించలేకపోయారో చెప్పాలన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటైతే జిల్లా ప్రజలందరికీ అనువుగా ఉండేదన్నారు. ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అవినీతిపై మాట్లాడిన విజయరమణారావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మాజీ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలపై మౌనం పాటించడం వెనక మతలబు ఏంటని ప్రశ్నించారు.


సభ్యత్వం నమోదు చేస్తున్న సురేశ్‌రెడ్డి

బీజేపీని బలోపేతం చేస్తాం

బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.సురేశ్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లిలో మంగళవారం ఇంటింటికీ వెళ్లి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటి రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదగడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాయకులు శ్రీధర్, రాములు, శ్రీనివాస్‌ ఉన్నారు.

• పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షుల ఎన్నిక

జ్యోతినగర్‌: పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షులుగా బొంతల సతీశ్‌బాబు, గూళ్ల అంజన్‌కుమార్‌ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన 35వ రాష్ట్ర కౌన్సిల్‌ సమావేశంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులుగా పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దామోదర్‌రెడ్డితో పాటు ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన స్కూల్‌ అసిస్టెంట్‌ బొంతల సతీశ్‌బాబు, టీటీఎస్‌ జెడ్పీ హైస్కూల్‌ జీవశాస్త్ర ఉపాధ్యాయులు గూళ్ల అంజన్‌కుమార్‌ రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సురేశ్, కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

కమాన్‌పూర్‌: మండలంలోని ముల్కలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నాంపెల్లి రాజ్‌కుమార్‌ పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన 35వ రాష్ట్ర కౌన్సిల్‌ సమావేశాలో రాజ్‌కుమార్‌ను రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షుడిగా ఎన్నికున్నారు. రాజ్‌కుమార్‌ ఎన్నికపై జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు గసిగంటి రమేశ్‌ హర్షం వ్యక్తం చేశారు.

జూలపల్లి: పీఆర్‌టీయూ కౌన్సిల్‌ సమావేశం హైదరాబాద్‌లో జరగగా, రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షులుగా మండలంలోని కుమ్మరికుంట ప్రభుత్వ పాఠశాల ఎల్‌ఎఫ్‌ఎల్‌ హెచ్‌ఎం గడ్డం అనంతరెడ్డి, పెద్దాపూర్‌ పాఠశాల ఎల్‌ఎఫ్‌ఎల్‌ హెచ్‌ఎం ఆకుల రాజన్న నియమితులయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, జూలపల్లి మండల అధ్యక్షుడు పెంచాల ముత్యంరావు, కార్యదర్శి బొల్లం ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

• సఖి కేంద్రం హెల్ప్‌లైన్‌ వినియోగించుకోవాలి

సంక్షిప్త వార్తలు

కమాన్‌పూర్‌: మహిళలు, ఆడపిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన సఖి కేంద్రం హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్‌ స్పెషలిస్ట్‌ చెంద్రు స్వప్న, లిటరసీ సేరు సంధ్యారాణి అన్నారు. మండలంలోని పేంచికల్‌పేట లక్ష్మి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు రక్షణ కల్పిస్తున్న భద్రత కేంద్రాలపై అవగాహన కల్పించారు. వీవో సంధ్యారాణి, కార్యదర్శి వసంత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

• సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ

రామగిరి: మండలంలోని పలువురికి మంగళవారం మంత్రి సహాయకుడు చంద్రశేఖర్‌ సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందజేశారు. బుధవారంపేట, లద్నాపూర్, రాజాపూర్, ఆదివారంపేట, బేగంపేట, నవాబ్‌పేట, నాగెపల్లి, రత్నాపూర్, పన్నూర్, కల్వచర్ల, పేద్దంపేట, సుందిళ్ల, జల్లారం, చందనాపూర్‌ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు మంగళవారం గ్రామపంచాయతీలో, వారి ఇళ్లకు వెళ్లి సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు.

కమాన్‌పూర్‌ మండలంలో..

కమాన్‌పూర్‌: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు మంత్రి శ్రీధర్‌బాబు పీఏ చంద్రశేఖర్‌ మంగళవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

యైటింక్లయిన్‌కాలనీ: ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్‌ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని కాంగ్రెస్‌ జిల్లా వైస్‌ ప్రెసిడెంట్‌ మారెల్లి రాజిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ ఆదేశాల మేరకు ఆర్జీ–2 ఏరియా సింగరేణి సహకారంతో యైటింక్లయిన్‌కాలనీలోని శ్మశాన వాటిక సుందరీకరణ పనులను సింగరేణి అధికారులతో కలిసి కాంగ్రెస్‌ నాయకులు ప్రారంభించారు. శ్మశాన వాటికలో పేరుకుపోయిన ముళ్లపొదలు తొలగించారు. శ్మశాన వాటికలో నీటి సౌకర్యం, విద్యుత్, సరఫరా సైతం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నాయకులు సదానందం, మార్క రాజు, ఓదెలు, రాజిరెడ్డి, రాకేశ్, అజయ్‌ పాల్గొన్నారు.

• పురుగుల మందు స్ప్రే చేస్తుండగా రైతుకు అస్వస్థత

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని తారుపల్లికి నాంపల్లి రవి అనే రైతు వరి పొలానికి పురుగుల మందు స్ప్రే చేస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు కాల్వశ్రీరాంపూర్‌ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్‌ మహేందర్‌ ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో కరీంనగర్‌ ఆసుపత్రికి తరలించారు.

• ప్రొఫెసర్‌ బాలగోపాల్‌ వర్ధంతి

గోదావరిఖని: ప్రొఫెసర్‌ బాలగోపాల్‌ 15వ వర్ధంతి మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో నిర్వహించారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి కుమారస్వామి, అన్వర్, రాములు, విశ్వనాథ్, శంకర్‌ పాల్గొన్నారు.

పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

రామగిరి: మండలంలో దేవీనవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మంథని సీఐ బొల్లపల్లి రాజుగౌడ్‌ సూచించారు. రామగిరి పోలీస్‌స్టేషన్‌లో దుర్గామాత మండప నిర్వాహకులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రామగిరి ఎస్సై చంద్రకుమార్, నిర్వాహకులు పాల్గొన్నారు.

• ఇసుక ట్రాక్టర్‌ పట్టివేత

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధి జనగామ గ్రామ శివారులో టూటౌన్‌ పోలీసులు మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టూటౌన్‌ కానిస్టేబుళ్లు కనకయ్య, రాజ్‌కుమార్‌ జనగామలో పెట్రోలింగ్‌ నిర్వహిస్తుండగా జనగామ గ్రామ శివారులో గోదావరి నదిలోని ఇసుకను గోదావరిఖనికి ఇసుకు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను, సదరు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం టూటౌన్‌ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సింగరేణి వార్తలు

కోలిండియా స్థాయి పోటీల్లో సత్తాచాటాలి

గోదావరిఖని: కోలిండియా స్థాయి క్రీడాపోటీల్లో సత్తా చాటి సింగరేణి జెండా ఎగురవేయాలని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ కోరారు. ఆర్జీ–2 సీఈఆర్‌ క్లబ్‌లో రెండు రోజుల పాటు కొనసాగనున్న సింగరేణి స్థాయి టేబుల్‌ టెన్నిస్, షటిల్‌ పోటీలను మంగళవారం జీఎం ప్రారంభించారు. ముందుగా క్రీడా జెండా ఎగురవేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదని క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగడమే ప్రధానమన్నారు. కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. యూనియన్‌ నాయకులు జీగురు రవీందర్, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం ఎస్.సంతోష్‌కుమార్, పర్సనల్‌ డీజీఎం అనిల్‌కుమార్, సివిల్‌ డీజీఎం ధనుంజయ, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి భూక్య దేశాయి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్‌ మహ్మద్, స్పోర్ట్స్‌ గౌరవ కార్యదర్శి వేణుగోపాల్, సూపర్‌వైజర్లు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, అశోక్‌ పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం ఎల్వీ సూర్యనారాయణ

కారుణ్య నియామక పత్రాలు అందజేత

రామగిరి: సెంటనరీకాలనీ ఎంవీటీసీలో శిక్షణ పొందిన నలుగురు కార్మికులకు ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు జీఎం కార్యాలయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. గుర్తింపు సంఘం ప్రతినిధి ఎం.రామచంద్రారెడ్డి, ఎస్‌వోటూ జీఎం బి.సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వరరావు, పర్సనల్‌ విభాగాధిపతి సుదర్శనం, డీపీఎం గుర్రం శ్రీహరి, జూనియర్‌ అసిస్టెంట్‌ క్రాంతికిరణ్‌ పాల్గొన్నారు.


నియామక పత్రం అందిస్తున్న జీఎం వెంకటేశ్వర్లు

ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ


రామగిరి: సేవాసమితి అధ్యక్షురాలు, ఉద్యోగులు


గోదావరిఖని: బతుకమ్మ సంబరాల్లో మహిళలు

రామగిరి: 'బతుకమ్మ పండుగ మన సంస్కృతికి ప్రతీక అని, ఆడుపడుచులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు' అని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ సేవాసమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, కొప్పుల విజయలక్ష్మి, అధికారులు, కార్యాలయ మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు మహిళా ఉద్యోగులతో కలిసి మంగళవారం బతుకమ్మ ఆటాపాట నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి రాష్ట్రంలో మాత్రమే ఉందని, ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10న సాయంత్రం 6గంటలకు సెంటనరీకాలనీ రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, పర్సనల్‌ విభాగాధిపతి సుదర్శనం, సీనియర్‌ ఎస్టేట్‌ అధికారి ఐలయ్య, డీపీఎం గుర్రం శ్రీహరి పాల్గొన్నారు.

జీఎం ఆఫీసులో బతుకమ్మ సంబరాలు

గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి సీఅండ్‌ఎండీ సతీమణి శారద, సేవా అధ్యక్షురాలు అనిత, ఏరియాలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

పోటాపోటీగా బ్యాడ్మింటన్, టేబుల్‌ టెన్నిస్‌ పోటీలు


బ్యాడ్మింటన్‌ పోటీల్లో సింగరేణి ఉద్యోగులు


టేబుల్‌ టెన్నిస్‌ పోటీల్లో ఉద్యోగులు

గోదావరిఖని: సింగరేణి స్థాయి బ్యాడ్మింటన్, టేబుల్‌ టెన్నిస్‌ పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుగులో మంగళవారం రాత్రి హోరాహోరీగా సాగాయి. 11 ఏరియాలకు చెందిన క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొన్నారు. మంగళవారం నుంచి ప్రారంభమైన పోటీలు బుధవారంతో ముగియనున్నాయి. పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులను కోలిండియా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ ఎన్నిక

రామగిరి: ఆర్జీ–3 ఏరియా ఐఎన్‌టీయూసీ నూతన రెసిడెన్షియల్‌ కమిటీని మంగళవారం డివిజన్‌ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్జీ–3, ఏపీఏ ఏరియా రెసిడెన్షియల్‌ కమిటీ సభ్యులుగా బత్తుల రమేశ్, మర్రి ఓదెలుయాదవ్, తాళ్లపల్లి నారాయణ, సత్రం సమ్మయ్య, పెద్ది సమ్మయ్య, బూడిద సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన కమిటీ పరిచయం చేసుకున్నారు.


నూతన కమిటీతో ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి

ప్రత్యేక పూజలు

గోదావరిఖని: శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్జీ–1 ఏరియా జీడీకే–2వ గనిలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు రంగు శ్రీనివాస్, రామస్వామి ఉన్నారు.

నియామకం

పెద్దపల్లిరూరల్‌: ఆల్‌ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌ ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన బొంకూరి సురేందర్‌ సన్నీ నియమితులయ్యారు. మంగళవారం ఏఐఎఫ్‌బీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బండ సురేందర్‌రెడ్డి మంగళవారం ప్రకటన విడుదల చేశారు.